RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 12 అక్టోబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 396 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



# హైదరాబాద్‌లో నీటి సంక్షోభం

- హైదరాబాద్‌లో పాతాళానికి భూగర్భ జలాలు
- గతేడాది కంటే మరింత లోతుకు నీటిమట్టం
- హైదరాబాద్‌లో భూగర్భ జలాల పరిస్థితి అంతకంతకూ దిగజారుతోంది
- ఈ ఏడాది భూగర్భజల మట్టాలు ఏకంగా 6.85 మీటర్ల మేర ఎక్కువ లోతుకు చేరినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.
- క్యూర్ పరిధిలోనూ తగ్గిన నీటి మట్టాలు

హైదరాబాద్

హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జలాల పరిస్థితి రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోంది. నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసినా భూగర్భజల మట్టాలు ఆశించిన స్థాయిలో పెరగకపోగా, గతేడాదితో పోలిస్తే మరింత లోతుకు పడిపోయాయి. ఈ పరిస్థితి నగరవాసులను కలవరపెడుతోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బోర్లు నీరు అందించలేని - మిగతా3లో




# డబుల్ బొనాంజా!

- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే ఇందిరమ్మ బీమా పథకం
- పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం
- నవంబర్ 19న ఈ పథకానికి శ్రీకారం చుట్టనున్నారు
- రాష్ట్రంలోని సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం స్పష్టం
- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కోటి 6 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకు వైద్య సాయం
- ఇందిరమ్మ బీమా పథకం అమల్లోకి వస్తే, కుటుంబ పెద్ద మరణించినా కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా రక్షణ




హైదరాబాద్

తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే ఇందిరమ్మ బీమా పథకాన్ని త్వరలో ప్రారంభించనుంది. నవంబర్ 19న ఈ పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని అమల్లోకి తీసుకురాబోతున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. కుటుంబానికి ఆదాయం సమకూర్చే పెద్ద వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే, ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం అందించేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని ఆయన వివరించారు. రాష్ట్రంలోని సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం అని డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మంలో జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా వెల్లడించారు. రాష్ట్రంలో కోటి 6 లక్షల కుటుంబాలకు చెందిన 3.42 కోట్ల మందికి ప్రతి నెలా 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 72 లక్షల మంది రైతులకు రైతు - మిగతా3లో



## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్

- 25 నగరాలకు మెట్రో సేవలు
- 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- చెన్నై విమానాశ్రయంలో ప్రధానికి ఘన స్వాగతం
- 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయి
- తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి
- పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది
- రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం.

## యాసంగి పంటలు వేయొద్దు.. నీరు ఇవ్వలేం

- రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి
- ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాగైనా సాగునీరు అందించే ప్రయత్నం చేస్తాం
- కానీ రానున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటలు సాగు చేయకుండా సహకరించాలి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



ఖమ్మం

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, దీంతో రానున్న రోజుల్లో సాగునీటితో పాటు తాగునీటి సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాగైనా సాగునీరు అందించే ప్రయత్నం చేస్తాం. కానీ రానున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటలు సాగు చేయకుండా సహకరించాలని - మిగతా3లో



## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి

- ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు
- ఢిల్లీలో అనవసర బారికేడ్ల తొలగింపునకు సుప్రీంకోర్టు ఆదేశం
- ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్ప మెట్రో, రైలు సేవలు ఆపవద్దని సూచన
- శాంతియుత నిరసనకారులను అక్రమంగా నిర్బంధించరాదని స్పష్టీకరణ
- నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ
- ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం



## ఆ చట్టాన్ని సవరించాల్సిందే

- పరీక్షల రోజుల్లో ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతులు నిలిపివేయాలి
- ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ కమిటీ
- ఎన్‌టీఏలో సంస్కరణలు, దాని బలోపేతంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కీలక సూచనలు
- 'ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం 15 నిమిషాల అదనపు సమయం'
- మోదీ సర్కార్ అహంకారం వీడాలి : కాంగ్రెస్

# ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా

- ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదు
- సమగ్ర ప్రక్షాళన చేస్తే సరిగా చేయాలని డిమాండ్
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్
- అర్హులైన ఓటర్లకు అన్యాయం చేయొద్దు
- తేదీ, సమయం చెప్పండి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం ఇవ్వండి



హైదరాబాద్

ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా తేదీ, సమయం చెప్పాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'సర్'లో ఏవైనా తప్పులు జరిగితే వాటిని సరిదిద్దుకుందామని, బీజేపీ కార్యకర్తలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిస్తే ప్రజాస్వామ్యానికి మేలు జరిగేదని సూచించారు. కానీ సర్‌పై జరుగుతున్న ఆందోళనలను తప్పుబడుతూ, ఓటు హక్కు కోల్పోయిన వారు ఎవరైనా ఉన్నారా? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రశ్నించడం సరికాదని మంత్రి పొన్నం తీవ్రంగా మండిపడ్డారు. ఓటరు జాబితా సమగ్ర ప్రక్షాళన చేస్తే సరిగా - మిగతా3లో




## ప్రభుత్వం భయపడుతోంది

- అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది
- సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోంది
- గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశాం
- మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోంది
- సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషం
- తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

మహాన్ న్యూస్

# బతుకమ్మ వేడుకలకు ముస్తాబైన చెల్లాపూర్ చెరువు కట్ట!

**చెరువు కట్టకు ఇరువైపులా గడ్డి తొలగింపు.. విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణ**

**మహాన్ న్యూస్, దుబ్బాక,అక్టోబరు 11:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డు ముస్తాబవుతోంది. పూల పండుగకు వచ్చే మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువు కట్ట పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నారు.చెల్లాపూర్ చెరువు కట్టపై ఇరువైపులా పెరిగిన గడ్డిని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. బతుకమ్మ వేడుకలు జరిగే ప్రాంతంలో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ పారిశుధ్య పనులు చేపట్టారు. అదేవిధంగా రాత్రి వేళల్లోనూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వీధుల గుండా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో బతుకమ్మ సంబరాలకు అవసరమైన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఏర్పాట్లపై కౌన్సిలర్ల పర్యవేక్షణ చెల్లాపూర్ రెండో వార్డు కౌన్సిలర్ గంభీర్‌పూర్ కనకరాజు, మూడో వార్డు కౌన్సిలర్ కంకణాల ఎల్లవ్వ మున్సిపల్ సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులను, బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పండుగ సందర్భంగా చెరువు కట్ట పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ఏర్పాట్లను పరిశీలించారు.పూలను పేర్చి బతుకమ్మను కొలిచే వేళ.. చెరువు కట్ట అందంగా ముస్తాబై, విద్యుత్ దీపాల వెలుగుల్లో పండుగ శోభను సంతరించుకోనుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే



బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు చెల్లాపూర్‌లో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

## శివాజీ మహారాజ్ మత నాయకుడు కాదు.. ప్రజా నాయకుడు- జగ్గారెడ్డి



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి **అక్టోబర్ :11** ....మహనీయుల చరిత్రను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు ఛత్రపతి శివాజీ మహరాజ్ ని ఓ మతానికి పరిమితం చేయడం కరెక్ట్ కాదు చరిత్రని వక్రీకరించి ఛత్రపతిని రాజకీయ లబ్ది కోసం బీజేపీ పార్టీ వాడుకుంటుంది ఛత్రపతి దగ్గర ఉన్నతాధికారులుగా ముస్లింలు పని చేశారు ఆయనకు కులం, మతంతో సంబంధం లేదు..ఆయన రాజ్యంలోని ప్రజల బాగోగులు, రాజ్య భద్రతే ముఖ్యం ఛత్రపతి గొప్ప వీరుడు ఆయన గురించి యువత అధ్యయనం చేయాలి సంగారెడ్డి బైపాస్ రోడ్ లో చత్రపతి విగ్రహా ఏర్పాటుకు జరిగిన భూమి పూజ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఒక మతానికి పరిమితం చేయడం సరికాదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి బైపాస్ రోడ్డులో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రాజ్య భద్రతకు ప్రాధాన్యమిచ్చిన గొప్ప ప్రజా నాయకుడు శివాజీ అని పేర్కొన్నారు. శివాజీ చరిత్రను బీజేపీ రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించి ప్రచారం చేస్తోందని జగ్గారెడ్డి ఆరోపించారు. శివాజీ పాలనలో హిందువులతో పాటు ముస్లింలు కూడా ఉన్నారని, దౌలత్ ఖాన్, ముల్లా హైదర్ వంటి ముస్లిం అధికారులు ఉన్నత స్థాయిలో పనిచేశారని ఆయన తెలిపారు. కులమతాలకు అతీతంగా తన రాజ్యంలోని ప్రజల బాగోగుల కోసం శివాజీ కృషి చేశారని అన్నారు. గొప్ప వీరుడైన శివాజీ ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతతో పాలన సాగించారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఒక రాజుగా ముస్లిం పాలకులతో యుద్ధాలు చేశారే తప్ప, ముస్లిం ప్రజలపై దాడులు చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలకు మతపరమైన అర్థాలు ఆపాదించడం సరికాదని అన్నారు. యువత శివాజీ మహారాజ్ చరిత్రను అధ్యయనం చేసి, ఆయన వీరత్వం, పాలనా దక్షత, ప్రజల పట్ల నిబద్ధతను తెలుసుకోవాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మహనీయుల చరిత్రను వక్రీకరించడం తగదని ఆయన పేర్కొన్నారు.

## నిన్న జరుపుకున్న జన్మదిన వేడుకను



మహాన్ న్యూస్ తెలియజేయడం పోవడం వల్ల ఈరోజు మహాన్ న్యూస్ ఎడిటర్ సత్యనారాయణ గారు. షేప్ చీఫ్ ఎడిటర్ సుజాత గారు. నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. ఆశీర్వాదాలు ఇలాంటి పుట్టినరోజులు ఇకముందు ఎన్నో జరుపుకోవాలని మహా న్యూస్ రిపోర్టర్లు అందరూ మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు .నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రతినిధి యాగండ్ల శ్రీనివాస్. గారి 43వ పుట్టినరోజు వేడుకలు, తన ఇద్దరి కుమారులు కేక్ కోయించి తండ్రికి శుభాకాంక్షలు చెప్పారు

## జీవో నం.6 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి

**: చుక్క రాములు**




**మహా న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 11** సంగారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల జీవో నం.6 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలని, చట్టప్రకారం బోనస్‌తో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, ఎనిమిది గంటల పని వంటి సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సీఐటీయూ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కనీస వేతనాల సవరణ జీవో విడుదలై నాలుగు నెలలైనా అనేక పరిశ్రమల్లో అమలు కావడం లేదన్నారు. కనీస వేతనాలను శాస్త్రీయంగా సవరించి నెలకు రూ.42 వేల వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బోనస్‌ను కార్మికులకు తప్పనిసరిగా చెల్లించాలన్నారు. కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మల్లేశం, జిల్లా కార్యదర్శి జి. సాయిలు, ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, కోశాధికారి కె. రాజయ్య, సహాయ కార్యదర్శి యాదగిరి సురేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 17 న బతుకమ్మ, అక్టోబర్ 20 న దసరా,జమ్మి పూజ,రావణదహన కండ కార్యక్రమం.



**అక్టోబర్ 11 ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి 9966132767** ఈరోజు రామచంద్రపురం డివిజన్ మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్,గ్రామ పురోహితులు బాలకృష్ణ పంతులు మరియు వారి సభ్యులు ఏర్పాటు చేసిన బతుకమ్మ,దసరా,జమ్మి పూజ, రవాణాదహనకండ కొరకు తేదీలను ఖరారు చెయ్యడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు గ్రామ పెద్దలు, అన్ని కులస్తుల పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటులో ముఖ్య అతిథిగా పాల్గొని అందరి సమక్షంలో,అందరి అంగీకారంతో అక్టోబర్ 17 న బతుకమ్మ సాయంత్రం 05:30 గంటలకు, అక్టోబర్ 20న దసరా, జమ్మి పూజ సాయంత్రం 05:35 నిమిషాలకు, రావణదహన కండ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,అన్ని సంఘాల కులస్థులు కలిసి పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రోత్సవాలు

**శామీర్ పేట, అక్టోబర్ 11 (అక్షర రేఖ) :**



శ్రీగాయత్రి మహాక్షేత్రంలో కన్నుల పండవగా శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభమైయ్యాయి. ఆలయ వ్యవస్థాపకులు, వాక్ బ్రహ్మ, వృజనోద్ధారక డాక్టర్ ఎస్విఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో వేదబ్రహ్మణుల మంత్రోశ్చరణల మధ్య ఆదివారం శరన్నవరాత్రోత్సవాలకు అంకురార్పణ గావించారు. మొదటి రోజు అమ్మవారిని బాలత్రిపురసుందరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ప్రాసన, ఋత్విక్ గరణము, అంకురార్పణము, కళశస్థాపన, అనుష్ఠానములు జరిపారు. ఉదయం అమ్మ వారికి ఉపనిషత్పూర్వక అభిషేకము, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, వేదపారాయణం, చండీ సప్తశతీపారాయణ, చండీ హోమం, దేవి భాగవత పారాయణము, శ్రీ చక్ర నవవర్ణార్చన, త్రికాల సహస్ర నామార్చనలు, తీర్థప్రసాద వితరణ చేశారు. అలాగే మధ్యాహ్నం 3-30 గంటల నుంచి చండీ హోమము. సాయంత్రం 5-30 గంటల నుంచి శ్రీ చక్ర నవావరణార్చన, సాయంత్రం 6-30 గంటల నుంచి లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, శ్రీ సూక్త పారాయణం, వేద స్వస్తి, దేవి భాగవత ప్రవచనం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు మహామంత్రపుష్పం, దర్బారు సేవ, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ పూజల్లో ఉమ్మడి మండలం భక్తులతో పాటు నగరానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## పెద్దగుండవెల్లిలో వైభవంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు.. పాల్గొన్న గ్రామస్థులు, యువకులు**



**మహాన్ న్యూస్,దుబ్బాక, అక్టోబరు 11:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఉత్సవాల నిర్వహణలో గ్రామ యువకులు చురుగ్గా పాల్గొంటూ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రవి, శ్రీకాంత్, సంతోష్, రామ్, పవన్, గణేష్, రంజిత్, బన్నీ, మణి, రాకేష్, రమేష్‌తో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి**



**అక్టోబర్ 11** 37వ వార్డులో యూజీడీ డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభివృద్ధిలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయాలి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.50 కోట్లలో రూ.22 కోట్ల పనులే పూర్తి.. మిగతా నిధులను రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, పట్టణంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డులో కౌన్సిలర్ జలేందర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న యూజీడీ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి విషయంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వార్డుల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంగారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. అయితే, ఆ నిధుల్లో కేవలం రూ.22 కోట్ల విలువైన పనులు మాత్రమే జరిగాయని, మిగిలిన నిధులను ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. సంగారెడ్డి పట్టణ అభివృద్ధి కోసం గతంలో మంజూరైన మిగిలిన నిధులను తిరిగి మంజూరు చేసి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ ప్రజలకు అవసరమైన డ్రైనేజీ, రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత, కాసాల బుచ్చిరెడ్డి, నాగరాజు గౌడ్, పల్లె సంజీవరావు, కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీకాంత్, దశరథ్ రెడ్డి, జాఫర్, సురేష్, నాయికోటి నవీన్, శ్రీకాంత్, వార్డు సభ్యుడు జీవీ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రెసెంట్ గ్లోబల్ స్కూల్‌లో దాండియా ఉత్సవం

**--2026.. ముఖ్య అతిథిగా మాద్రి తన్విశ్రీ గారు.**




**ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో ఉన్న క్రెసెంట్ గ్లోబల్ స్కూల్‌లో నిర్వహించిన దాండియా ఉత్సవం--2026 కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ సతీమణి మాద్రి తన్విశ్రీ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన్విశ్రీ గారు మాట్లాడుతూ, ఇలాంటి సాంస్కృతిక వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడంతో పాటు, ఐక్యతాభావాన్ని ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తు మహేందర్‌రెడ్డి కుటుంబానికి బీజేపీ నాయకుల పరామర్శ



**మహాన్ న్యూస్, దుబ్బాక,అక్టోబరు 11:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్‌కు చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు సత్తు మహేందర్‌రెడ్డి ఇటీవల మృతి చెందడంతో పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు సత్తు తిరుమల్‌రెడ్డి సోదరుడైన మహేందర్‌రెడ్డి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.బీజేపీ సీనియర్ నాయకులు గురువారెడ్డి, గిరీష్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి తదితరులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, మహేందర్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రజినీకర్‌రెడ్డి, నంగునూరు మండల బీజేపీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, దుబ్బాక మండల అధ్యక్షుడు మంద అనిల్‌రెడ్డి, కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కూడిక్యాల రాములు, వడ్ల రాజు, నరేష్, బీజేపీ సీనియర్ నాయకుడు రత్నాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు శెట్టి భూపతి తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు. పలువురు నాయకులు, మిత్రులు మహేందర్‌రెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.

మహాన్ న్యూస్

# గోదావరి జలాలతో ముథోల్‌ను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

- బాసరలో ఎమ్మెల్యే పవార్

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :11-10-2026** నిర్మల్ జిల్లా ముథోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి గోదావరి జలాలను అందించి, రైతుల పొలాలను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో 28వ ప్యాకేజీ పనులు త్వరగా ప్రారంభమై పూర్తికావాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆకాంక్షించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం అమ్మవారిని దర్శించుకుని, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 28వ ప్యాకేజీకి సంబంధించిన పత్రాలను అమ్మవారి పాదాల చెంత ఉంచి, ప్రాజెక్టుకు త్వరగా అనుమతులు, నిధులు మంజూరు కావాలని ప్రార్థించార ఈ సందర్భంగా ఎమ్మెల్య మాట్లాడుతూ.. 28వ ప్యాకేజీ పూర్తయితే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలను వినియోగించి ముథోల్ నియోజకవర్గంలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించవచ్చని తెలిపారు. దీంతో రైతులకు సాగునీటి ఇబ్బందులు తగ్గి, వ్యవసాయ రంగానికి ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నియోజకవర్గ అభివృద్ధికి కీలకమని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 28వ ప్యాకేజీ పనుల కోసం రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. త్వరలోనే ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు, నిధులు త్వరగా లభించి పనులు పూర్తయితే నియోజకవర్గంలోని రైతులకు ఎంతో మేలు



జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గోదావరి జలాలు ప్రతి గ్రామానికి చేరి, బీడు భూములు సైతం సాగులోకి వచ్చి, పంట పొలాలు పచ్చదనంతో కళకళలాడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. రైతుల జీవితాల్లో సంతోషం నింపడమే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మండల సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు అలరించిన అటుకుల బతుకమ్మ పండుగ ఉత్సవాలు.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేదీ:11-102026.** కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంతో పాటు, వివిధ గ్రామాలలో ఆదివారం రెండవ రోజు అటుకుల బతుకమ్మ పండుగ ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుపుకున్నారు .తెలంగాణ సంస్కృతిని, ఆడబిడ్డల జీవన విధానాన్ని ప్రతిబింబించే ఈ పండుగ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. వర్షాకాలం తర్వాత ప్రకృతి పచ్చదనంతో కళకళలాడుతున్న సమయంలో, తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి రంగుల రంగుల అడవి పూలతో బతుకమ్మను గోపురాకారంలో ఎత్తుగా సమకూర్చి, పూల రాశిపై పసుపుతో చేసిన ‘ గౌరమ్మ’ ను ( పార్వతీ దేవి స్వరూపం) ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో పూజించారు. 9 రోజులు వేడుకలు: మహాలయ అమావాస్య ( పెత్రుమాస) రోజు ప్రారంభంమై, దుర్గాష్టమి ( సద్దుల బతుకమ్మ) వరకు 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఆడపడుచులు అందరూ కొత్త బట్టలు ధరించి, సాయంత్రం వేళల్లో బతుకమ్మ చుట్టూ చేరి లయ బద్దంగా జానపద ( బతుకమ్మ) పాటలు పాడుతూ చప్పట్లతో, చిన్న పిల్లలు, మహిళలు కోలాటాలతో నృత్యాలు చేశారు.రెండవ రోజు ( ప్రాంతాలను బట్టి 9 రోజులు) పూజల తర్వాత సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు బతుకమ్మలను గ్రామ సమీపంలో ఉన్న చెరువులో లేదా బావుల్లో ( నీటి ప్రవాహంలో) నిమజ్జనం చేశారు.బతుకమ్మలో ఉపయోగించే తంగేడు, గునుగు, వంటి పూలకు నీటిని శుద్ధి చేసే గుణం, అలాగే మంచి ఆయుర్వేద గుణాలు కలిగి ఉంటాయి. ఈ పండుగ సమయంలో పుట్టింటికి వచ్చిన ఆడబిడ్డలు కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడుపుతూ,బంధాలను మరింత బలపరుచుకున్నారు.

# స్వర్గీయ యనగండ్ల ఆంజనేయులు గౌడ్ గారు మరణించిన వార్త దయానంద్ గౌడ్ ద్వారా తెలిసి సంతాపం ప్రకటిస్తూ మీ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గీయులు ఎనగండ్ల ఆంజనేయులు గౌడ్ గారు మరణించినారని నాకు దయానంద్ గౌడ్ ద్వారా తెలిసి దిబ్భ్రాంతి వ్యక్తపరుస్తా ఉన్నాను ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ నీ తమ్ముడు కర్నాటి మనోహర్ వీరు ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ సాంబయ్య గౌడ్ గారి కుమారుడుగా అందరికీ సుపరిచితుడు మరియు సాంబయ్య గౌడ్ గారు మా ఊరి అల్లుడు అని మేము సంతోషిస్తున్నాం మా ఊరు నుండి స్వర్గీయ నిమ్మగూడెం దానయ్య గారి పెద్ద కూతురు లక్ష్మమ్మ గారిని వివాహం చేసుకోవడం జరిగింది అటు నుంచి ఈ మహేశ్వరానికి మరియు నీదునూరు గ్రామానికి అభినాభావ సంబంధాలు ఉన్నావని చెప్పడానికి పాత జ్ఞాపకాలను మరొక్కసారి మీ అందరితో పాలుపంచుకుంటున్నాను స్వర్గీయ సాంబయ్య కాక గారు మొట్టమొదటిసారి కందుకూరు మండలానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా వారి యొక్క సేవలను సుమారు 20 సంవత్సరములు అందించినాడని తెలియపరుస్తాను మరి సాంబయ్య కాక గారు స్వర్గీయ ఎన్టీ రామారావు గారికి చాలా దగ్గరి సంబంధాలు ఉన్నావని తెలియపరుస్తూ మీ కర్నాటి సాంబయ్య కాక గారు నేరుగా ఎన్.టి.రామారావు గారితో మాట్లాడడం జరిగింది ఎన్టీ రామారావు గారిని కలుసుకోవడం కూడా జరిగిందని చెప్పడానికి నేను నిదర్శనం మరియు ఈరోజు మా అన్న స్వర్గీయ ఆంజనేయులు గౌడ్ గారు మరణాన్ని జీర్ణించుకోలేక దిగ్భ్రాంతి వ్యక్తపరుస్తా ఉన్నాను ఎందుకనగా ప్రతి రోజు అన్నగారు నాకు వాట్సాప్ లో మరియు ఫేస్బుక్లో మేమిద్దరం మాట్లాడుకోవడం జరుగుతుంది మరి గత నాలుగైదు రోజుల నుండి అన్నగారు వాట్సప్ ఓపెన్ చేయడం లేదు నేను అంతగా పట్టించుకోలేదు అన్నగారి మరణం వారి కుటుంబానికి తీరని లోటు వారి కుటుంబానికి కాకుండా నిమ్మగూడెం కుటుంబానికి కూడా చాలా లోటు వారు నిమ్మగూడెం కుటుంబంలో ముందు వరుసలో ఉండి అందరి పెళ్లిళ్ల పేరంటాలు చేసిన వ్యక్తిగా ఒక శక్తిగా ఒక గౌడ సమాజం నుండి అందరికీ సుపరిచితులు ఆంజనేయులు అన్నగారు ఎవ్వరిని కూడా పేరు పెట్టి పిలవడు ఆయన అన్నా తమ్మి కాక మామ అని సంబోధిస్తూ మరి నీదునూరు గ్రామంలో చాలామంది ముస్లిం మైనారిటీలు ఉన్నారు కాబట్టి వారందరినీ చిచ్చా మామ అని సంబోధిస్తూ ఎవరికి కూడా హాని చేయని నా అన్నగారు ఈరోజు భగవంతుని సన్నిధిలో చేరినందుకు నేను మరొక్కసారి అన్నగారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ మీ తమ్ముడు కర్నాటి మనోహర్ అంజన్న గారు మీరు ఏ లోకంలో ఉన్న భగవంతుడు మీ ఆత్మకు శాంతిని ఇవ్వాలని అలాగే మీ




కుటుంబ సభ్యులకు మీ భార్యాబిడ్డలకు ఆత్మస్థైర్యాన్నిచి ముందుకు నడిపించాలని నిన్ను కోరుకునే మీ తమ్ముడు కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు సదా మీ సేవలో మీ కర్నాటి, ఓం శాంతి, ఓం శాంతి, ఓం శాంతి, స్వర్గ లోక ప్రాప్తిరస్తు

## నిన్న జరుపుకున్న జన్మదిన వేడుకను




**మహాన్ న్యూస్ తెలియజేయడం పోవడం వల్ల ఈరోజు మహాన్ న్యూస్ ఎడిటర్** సత్యనారాయణ గారు. షేప్ చీఫ్ ఎడిటర్ సుజాత గారు. నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. ఆశీర్వాదాలు ఇలాంటి పుట్టినరోజులు ఇకముందు ఎన్నో జరుపుకోవాలని మహా న్యూస్ రిపోర్టర్లు అందరూ మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు . నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రతినిధి యాగండ్ల శ్రీనివాస్. గారి 43వ పుట్టినరోజు వేడుకలు, తన ఇద్దరి కుమారులు కేక్ కోయించి తండ్రికి శుభాకాంక్షలు చెప్పారు

## దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో బీసీల హక్కుల సాధన సభలో ప్రసంగిస్తున్న మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు

తేదీ, 9,10,2026, శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోని పద్మశాలి భవనంలో నిర్వహించిన బీసీల సదస్సులో మాట్లాడుతున్న పెద్దలు మాజీ ఐఏఎస్ మరియు బిసి ఇంటిలెక్చువల్ ఫోరం చైర్ పర్సన్ చిరంజీవి గారు మరి ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు బంగారయ్య గారు మరియు బీసీ సమాజానికి చెందిన ప్రతి ఒక్క బీసీ నాయకులకు బీసీ విద్యావంతులు మేధావులు కవులు కళాకారులకు అక్కడికి విచ్చేసిన బిసి బిడ్డలు ప్రతి మండలము నుండి ప్రతి గ్రామము నుండి బీసీలు పెద్ద ఎత్తున రావడం జరిగింది మరి ఇంత మంచి




కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి దుబ్బాక నియోజకవర్గ ప్రజానీకానికి బీసీ సమాజానికి బీసీల ఐక్యత కోసం బీసీల హక్కుల సాధన కోసం గత రెండు సంవత్సరముల నుండి పోరాడుతున్న బీసీ బిడ్డ మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు వారితో పాటు నేను అనగా కర్నాటి మనోహర్ మహేశ్వరం బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం అన్నగారికి ప్రతిరోజు ప్రతి దినము అనుదినము అనుక్షణం చేదోడు వాదోడుగా ఉంటూ 24/7 బీసీ సమాజాని కోసం సేవలు అందిస్తున్న పెద్దలు చిరంజీవి గారికి చిరంజీవి గారి ఆధ్వర్యంలో వారి సూచనల ప్రకారం ఎందుకు అనగా వారు చాలా పెద్ద మేధావి 100 మందికి ఒకేసారి సమాధానం చెప్పే అంత పెద్ద మేధావి కాబట్టి వారు చదువుకున్న వారు మరియు మన బీసీ కులంలో ఏ కులములో ఎంత జనాభా ఉన్నదో వారి వద్ద పూర్తి సమాచారం ఉన్నది ఏ కులము వారికి ఎన్ని ఎమ్మెల్యే సీట్లు రావాలి అనే సమాచారం అన్న వద్ద ఉన్నది మరియు జనాభా దామాషా ప్రకారం మనకు ఎంత పర్సంటేజ్ కావాలో అన్న వద్ద పూర్తి సమాచారం ఉన్నది లెక్కలు తో సహా ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది మరియు మన బీసీలను అందరము ఏకమై మన ఐక్యత చాటుకుంటే మన బీసీ ఓట్లు మనమే వేసుకుంటే రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గ పునర్విభజన తరువాత మన రాష్ట్రంలో 50 నుండి 60 ఎమ్మెల్యే సీట్లు పెరుగుతున్నందున మన బీసీ సమాజం బీసీ నాయకులు బీసీ యువతీ యువకులు, బీసీ విద్యార్థులు బీసీ మేధావులు కవులు కళాకారులు ఉద్యమకారులు మీరందరూ కూడా ఇప్పటినుండి ఎమ్మెల్యే కావడానికి ఎవరి ప్రయత్నంలో వారు ఉండాలని ఆ యొక్క సభ ముఖ్య ఉద్దేశం నేను కూడా ఆ సభలో పాల్గొనడం జరిగింది మరి ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన దుబ్బాక బీసీ అన్న తమ్ములకు బీసీ అక్కా చెల్లెళ్లకు బీసీ యువతీ యువకులకు నా తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరి బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరి ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ జాక్ నాయకుడు డాక్టర్ అవ్వరు వేణు గారు కర్నాటి మనోహర్ బంగారయ్య చాలామంది బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది, జై బిసి, జై జై బీసీ, బీసీల ఐక్యత, వర్ధిల్లాలి మేమెంతో మాకంతా మనమెంతో మనకంత హిస్సా ఇజ్జత్ హుకోమత్ ఈ మూడు నినాదాలు తో ముందుకు సాగుదాం మన హక్కులు సాధించుకుందాం

## గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు పెద్దల పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులకు నివాళులర్పిస్తున్న, సిబిఎన్ గారు,




తేదీ, 10,10,2026, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు పెద్దల పండుగ సందర్భంగా వారి తండ్రిగారు స్వర్గీయ ఖర్జూర నాయుడు గారికి తల్లిగారు అమ్మనమ్మ గారికి మరియు తల్లితండ్రులతో సమానంగా గౌరవిస్తున్న మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయులు నందమూరి తారక రామారావు గారికి మరియు నందమూరి బసవతారకం గారికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు నాయుడు గారు బాబు గారు వారి తల్లిదండ్రులతో సమానంగా పిల్లనిచ్చిన మామను మరియు పిల్లనిచ్చిన అత్తమను తల్లి తండ్రి వలె గౌరవిస్తున్నందుకు బాబు గారికి అభినందనలు శుభాకాంక్షలు నేటి తరంలో మీలాంటి పెద్ద మనసున్న మహారాజు ఎవరు లేరు ఎందుకనగా మీ తండ్రి స్వర్గీయ నారా ఖర్జూర నాయుడు మరియు మీ తల్లిగారు స్వర్గీయ అమ్మనమ్మ గారితో సమానంగా ఎన్టీ రామారావు గారిని వారి ధర్మపత్ని బసవతారకం గారిని గౌరవిస్తూ ఈరోజు పెద్దల పండుగ సందర్భంగా మీరు వారికి ఘన నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించినందుకు అభినందిస్తూ కర్నాటి మనోహర్ అభివృద్ధి ప్రదాత విశ్వ నగర విజేత హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలిపిన మహా మేధావి నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమరావతిని అందనంత దూరానికి అభివృద్ధి పరుస్తూ ప్రపంచ దేశాల అధినేతలు అందరూ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తొంగి చూస్తున్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను మహేశ్వరం బీసీ ఉద్యమ నాయకులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు నారావారి కుటుంబ సభ్యులకు నందమూరి కుటుంబ సభ్యులకు అభిమానిగా మీ కర్నాటి

## స్వర్గీయ యనగండ్ల ఆంజనేయులు గౌడ్ గారు మరణించిన వార్త దయానంద్ గౌడ్ ద్వారా తెలిసి సంతాపం ప్రకటిస్తూ మీ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గీయులు ఎనగండ్ల ఆంజనేయులు గౌడ్ గారు మరణించినారని నాకు దయానంద్ గౌడ్ ద్వారా తెలిసి దిబ్భ్రాంతి వ్యక్తపరుస్తా ఉన్నాను ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ నీ తమ్ముడు కర్నాటి మనోహర్ వీరు ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ సాంబయ్య గౌడ్ గారి కుమారుడుగా అందరికీ సుపరిచితుడు మరియు సాంబయ్య గౌడ్ గారు మా ఊరి అల్లుడు అని మేము సంతోషిస్తున్నాం మా ఊరు నుండి స్వర్గీయ నిమ్మగూడెం దానయ్య గారి పెద్ద కూతురు లక్ష్మమ్మ గారిని వివాహం




చేసుకోవడం జరిగింది అటు నుంచి ఈ మహేశ్వరానికి మరియు నీదునూరు గ్రామానికి అభినాభావ సంబంధాలు ఉన్నావని చెప్పడానికి పాత జ్ఞాపకాలను మరొక్కసారి మీ అందరితో పాలుపంచుకుంటున్నాను స్వర్గీయ సాంబయ్య కాక గారు మొట్టమొదటిసారి కందుకూరు మండలానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా వారి యొక్క సేవలను సుమారు 20 సంవత్సరములు అందించినాడని తెలియపరుస్తాను మరి సాంబయ్య కాక గారు స్వర్గీయ ఎన్టీ రామారావు గారికి చాలా దగ్గరి సంబంధాలు ఉన్నావని తెలియపరుస్తూ మీ కర్నాటి సాంబయ్య కాక గారు నేరుగా ఎన్.టి.రామారావు గారితో మాట్లాడడం జరిగింది ఎన్టీ రామారావు గారిని కలుసుకోవడం కూడా జరిగిందని చెప్పడానికి నేను నిదర్శనం మరియు ఈరోజు మా అన్న స్వర్గీయ ఆంజనేయులు గౌడ్ గారు మరణాన్ని జీర్ణించుకోలేక దిగ్భ్రాంతి వ్యక్తపరుస్తా ఉన్నాను ఎందుకనగా ప్రతి రోజు అన్నగారు నాకు వాట్సాప్ లో మరియు ఫేస్బుక్లో మేమిద్దరం మాట్లాడుకోవడం జరుగుతుంది మరి గత నాలుగైదు రోజుల నుండి అన్నగారు వాట్సప్ ఓపెన్ చేయడం లేదు నేను అంతగా పట్టించుకోలేదు అన్నగారి మరణం వారి కుటుంబానికి తీరని లోటు వారి కుటుంబానికి కాకుండా నిమ్మగూడెం కుటుంబానికి కూడా చాలా లోటు వారు నిమ్మగూడెం కుటుంబంలో ముందు వరుసలో ఉండి అందరి పెళ్లిళ్ల పేరంటాలు చేసిన వ్యక్తిగా ఒక శక్తిగా ఒక కూడా పేరు పెట్టి పిలవడు ఆయన అన్నా తమ్మి కాక మామ అని సంబోధిస్తూ మరి నీదునూరు గ్రామంలో చాలామంది ముస్లిం మైనారిటీలు ఉన్నారు కాబట్టి వారందరినీ చిచ్చా మామ అని సంబోధిస్తూ ఎవరికి కూడా హాని చేయని నా అన్నగారు ఈరోజు భగవంతుని సన్నిధిలో చేరినందుకు నేను మరొక్కసారి అన్నగారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ మీ తమ్ముడు కర్నాటి మనోహర్ అంజన్న గారు మీరు ఏ లోకంలో ఉన్న భగవంతుడు మీ ఆత్మకు శాంతిని ఇవ్వాలని అలాగే మీ కుటుంబ సభ్యులకు మీ భార్యాబిడ్డలకు ఆత్మస్థైర్యాన్నిచి ముందుకు నడిపించాలని నిన్ను కోరుకునే మీ తమ్ముడు కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు సదా మీ సేవలో మీ కర్నాటి, ఓం శాంతి, ఓం శాంతి, ఓం శాంతి, స్వర్గ లోక ప్రాప్తిరస్తు

మహాన్ న్యూస్

# నానాజీ దేశముఖ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

నానాజీ దేశముఖ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రవేశ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 11 అక్టోబర్ 1916 రోజున మరణము 27 ఫిబ్రవరి 2010 నానాజీ దేశముకుగా సుప్రసిద్ధుడు ఒక భారతీయ సామాజిక కార్యకర్త మరియు రాజకీయ నాయకుడు ఆయన విద్య ఆరోగ్యం మరియు గ్రామీణ స్వాలంబన రంగాలలో పనిచేసినడు ఆయనకు మరణానంతరం 2019లో భారత ప్రభుత్వం భారతరత్నను ఆయన భారతీయ జనతా పార్టీకి పూర్వగామి ఆయన జనసం పాటు కుడి పక్ష హిందుత్వ వార మిలటరీ రాష్ట్రీయ స్వయంసేవ సన్ ఆర్ఎస్ఎస్ రాజ్యసభ పార్లమెంటు సభ్యుడు పదవీకాలం 22 నవంబర్ 1999 నుండి 21 నవంబర్ 2005 వరకు లోక్సభ పార్లమెంట్ సభ్యుడు 1977 నుండి 198 వరకు వ్యక్తిగత వివరాలు చండికాదాస్ అమృత్ రావు దేశముఖ 11 అక్టోబర్ 1916 రోజున జన్మించినాడు జన్మస్థలము కడవలి హైదరాబాద్ రాష్ట్రం బ్రిటిష్ ఇండియా ప్రస్తుత మహారాష్ట్ర భారతదేశం మరణము 27 ఫిబ్రవరి 2010 వయస్సు 93 సంవత్సరంలో మరణ స్థలం చిత్రకూట్ మధ్యప్రదేశ్ రాష్ట్ర భారతదేశం పార్టీ ఇచ్చిన సన్ విద్య బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ పిల్లా అని అవార్డులు భారతరత్న జనవరి 19 పద్మ విభూషణ్ 1999 బాల్యం నానాజీ 11 అక్టోబర్ 1916 రోజున బ్రిటిష్ ఇండియాలోని హైదరాబాద్ రాష్ట్రంలోని పర్భాని జిల్లాలో ఒక మరాఠీ కుటుంబంలో జన్మించినాడు అతను చదువు కోసం డబ్బు సంపాదించడానికి కూరగాయల వ్యాపారిగా పని చేసినాడు అతను షికారులో ఉన్న పాఠశాలకు వెళ్ళాడు అక్కడ అతను స్కాలర్షిప్ పొందాడు అతను బిర్లా కళాశాలలో చదువుకున్నాడు చిన్నతనంలో అతను బాల గంగాధర్ తిలక్ చేత ప్రేరణ పొందినాడు ఇప్పుడు ఆర్ఎస్ఎస్ అధిపతి ఎమ్మెస్ గోల్వాల్కర్ అతని గోరఖ్పూర్ కు ప్రచారకగా పూర్తి కాల కార్యకర్తగా పంపినాడు అతను మొత్తం ఉత్తరప్రదేశ్ కు సహ ప్రాంతంగా ఎదిగినాడు ఆర్ఎస్ఎస్ వాలంటరీస్ దేశముఖ కుటుంబం ఎల్లప్పుడు ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు మరియు హిందూ జాతీయ వాద భావజాలమైన హిందుత్వ కార్యకర్త అయిన కె.వివారితో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవాడు హేగ్డే వారితో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవాడు 1940లో హెగ్డే వార్ మరణం అనంతరం తరువాత దేశముఖ్ ఆర్ఎస్ లెస్ లో చేరాడు ఆయనను ప్రచ్చారకుగా ఉత్తరప్రదేశ్ కు పంపారు ఆగ్రాలో ఆయన బీజేఎస్ నాయకుడైన దీన్ దయాలు ఉపాధ్యాయులు కలిసినాడు తరువాత ఆయన ఒక ధర్మశాలలో ఉండవలసి వచ్చింది కానీ అక్కడ వరుసగా మూడు రోజులు కంటే ఎక్కువ ఉండడానికి ఎవరికీ అనుమతి లేనందున ధర్మశాలలను మారుస్తూ ఉండవలసి వచ్చింది చివరికి బాబా రాగవ్ దాస్ ఆయనకు భోజనం వండి పెట్టాలనే షరతులపై ఆశ్రయించారని తీరుతారు మూడు సంవత్సరాల లోపు గోరఖ్పూర్ మరియు దాని పరిసర ప్రాంతాలలో దాదాపు 250 సంకు శాఖలు ప్రారంభమయ్యాయి అతను 1950లో ఘోరగ్పూర్ లో ఆర్ఎస్ఎస్ యొక్క విద్యా విభాగమైన భారతదేశపు మొట్టమొదటి విద్యా భారతి స్థాపించినాడు 1947లో ఆర్ఎస్ఎస్ రెండు పత్రికలను రాష్ట్ర ధర్మ మరియు పంచ జన్య అలాగే స్వదేష్ అనే వార్త పత్రికకు ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు దేశముఖ కు మేనేజింగ్ డైరెక్టర్ పాత్ర ఇవ్వబడింది 1948లో నాథూరామ్ గాడ్సే మహాత్మా గాంధీని హత్య చేసిన తర్వాత ఆ సమస్త గణనీయమైన రాజకీయ వ్యతిరేకతను ఎదుర్కొంది ఏది ప్రభుత్వం విధించిన నిషేధంతో ముగిసింది ఈ రాజకీయ అణచివేతకు ప్రతిస్పందనగా ఆ సంస్థ తన సైన్ధాంతిక సామాగ్రిని వ్యాప్తి చేయడం కొనసాగించడానికి మరింత రహస్య విధానాన్ని అవలంబించింది ఈ కాలంలో దేశముఖ ఒక కీలక వ్యక్తిగా ఉద్భవించినాడు రహస్య ప్రచురణ ప్రయత్నాలను నిర్వహించడంలో కేంద్ర పాత్ర పోషించినాడు రాజకీయ జీవితం ఆర్ఎస్ఎస్ పై నిషేధాన్ని ఎత్తివేసి బి జె ఎస్ ఏర్పడినప్పుడు ఉత్తరప్రదేశ్లో పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించమని గోల్వాల్కర్ దేశ్ముఖను కోరారు క్షేత్రస్థాయిలో బీజేఎస్ను బలోపేతం చేయడంలో దేశముఖ యొక్క పునాది కృషి ఎంతగానో సహాయపడింది రా మనోహరోహియాతో ఆయనకున్న సంబంధాలు దేశంలోని ఇతర సోషలిస్టు పార్టీలకు బి జె ఎస్ ను దగ్గర చేయడానికి సహాయపడ్డాయి లోహియా మరియు దేశముకుల అనుబంధం 1967 రాష్ట్ర ఎన్నికల తర్వాత ఉత్తరప్రదేశ్లో మొదటి కాంగ్రెస్ ఇతర సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడానికి దారితీసింది తర్వాత జనతా పార్టీ ప్రభుత్వానికి ప్రధానమంత్రి అయిన మురారి దేశాయ్ ఆయనకు పరిశ్రమల శాఖ మంత్రి పదవిని ప్రతిపాదించగా కానీ దేశ్ముఖ ప్రతిపాదనను తిరస్కరించినాడు ఎమర్జెన్సీ రద్దు తర్వాత జరిగిన 1977 ఎన్నికలలో దేశ్ముఖ ఉత్తర్ ప్రదేశ్ లోని బలరాంపూర్ లోక్సభ నియోజకవర్గ నుండి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలోని ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం ఆయనను రాజ్యసభకు నామినేట్ చేసింది అవార్డులు




మరియు గుర్తింపులు 1999లో వాజ్పేయి యొక్క బీజేపీ ప్రభుత్వం దేశముకు భారతదేశపు రెండో అత్యున్నత పూర్వ పురస్కారమైన పద్మ విభూషణం ప్రధానం చేసింది 2019లో నరేంద్ర మోడీ యొక్క బీజేపీ ప్రభుత్వం ఆయనకు మరణ అనంతరం భారతదేశం అత్యున్నత గౌరవ పురస్కారమైన భారతరత్నం ప్రధానం చేసింది మరణము దేశముఖ తాను స్థాపించిన మహాత్మా గాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 27 ఫిబ్రవరి 2010 రోజున మరణించినాడు ఆయన వృద్ధాప్యం కారణంగా కొంతకాలం అనారోగ్యంతో ఉన్నాడు మరియు చికిత్స కోసం ఢిల్లీకి వెళ్లడానికి నిరాకరించినాడు ఆయన తన శరీరాన్ని న్యూఢిల్లీలోని దదిచి దేహదావ్ సంస్థకు వీలునామగా రాశాడు అందువల్ల ఆయన శరీరాన్ని వైద్య పరిశోధన కోసం ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కు పంపించినాడు ఈరోజు నానాజీ దేశ్ముఖ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగాబాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న విజయ్ పాండురంగ బట్కర్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు విజయ్ పాండురంగ బట్కర్ గారి జన్మదినం సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరి శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఒక భారతీయ కంప్యూటర్ శాస్త్రవేత్త ఐటి నాయకుడు మరియు విద్యావేత్త భారతదేశపు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఇన్ సూపర్ కంప్యూటర్ రూపశిల్పిగా ఆయన ప్రసిద్ధి చెందినాడు ఇక్కడ ఆయన పరం సూపర్ కంప్యూటర్ల అభివృద్ధికి నాయకత్వం వహించినాడు ఆయన పద్మశ్రీ పద్మభూషణ్ మరియు మహారాష్ట్ర భూషణ్ పురస్కార గ్రహీత భారతీయ కంప్యూటర్ పత్రిక డేటా వెస్ట్ ఆయనను భారతదేశ ఐటీ పరిశ్రమ మార్గదర్శులలో ఒకరిగా పేర్కొంది ఆయన సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్ కంప్యూటర్ ఇన్ వ్యవస్థాపకుడు మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు ప్రస్తుతం భారతదేశం కోసం ఎక్సా స్కేల్ సూపర్ కంప్యూటర్ అభివృద్ధికి పని చేస్తున్నాడు నలంద విశ్వవిద్యాలయం క్యాన్సిలర్ గా పదవీకాలం 25 జనవరి 2017 నుండి 29 ఏప్రిల్ 23 వరకు వ్యక్తిగత వివరాలు పుట్టింది విజయ్ పాండురంగ బట్కర్ 11 అక్టోబర్ 1946 రోజున జన్మించినాడు ప్రస్తుతం వారి యొక్క వయసు 79 సంవత్సరంలో పుట్టిన స్థలము మురంభ అకోలా జిల్లా మహారాష్ట్ర భారతదేశం విద్య విశ్వేశ్వరయ్య నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బిఈ మహారాజా నయాజీరావు యూనివర్సిటీ ఆఫ్ బరోడా ఎం ఈ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ పీహెచ్డీ ప్రసిద్ధి చెందింది పరం సూపర్ కంప్యూటర్ల రూపశిల్పి అవార్డులు ఆసియా శాస్త్రవేత్త 100 2016 లో పద్మభూషణ్ 2017 పద్మశ్రీ 2000 మహారాష్ట్ర భూషణ్ 1999 బట్కర్ జనవరి 2017 నుండి భారతదేశంలోని బీహార్ లో ఉన్న నలందా విశ్వవిద్యాలయానికి చాన్సిలర్ గా ఉన్నారు. 2012 నుండి 2017 వరకు ఆయన ఐఐటి ఢిల్లీ బోర్డు అఫ్ గవర్నర్స్ చైర్మన్గా పని చేసినారు ప్రస్తుతం ఆయన భారతీయ శాస్త్రవేత్తల లాభాపేక్ష లేని సమస్త అయినా విజ్ఞాన భారతికి చైర్మన్గా పనిచేస్తున్నాడు కెరీర్ బట్కర్ భారత దేశంలోని మహారాష్ట్రలో మీ అకోలా జిల్లా మూర్తిజాపూర్ తాలూకా మురంబాలు ఒక మహారాష్ట్ర కుటుంబంలో జన్మించినాడు అతను నాగపూర్ లోని నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిగ్రీని వడవ ధరలోని ఎంఎస్ యూనివర్సిటీ ఆఫ్ బరోడా నుండి ఎం ఈ డిగ్రీని మరియు ఐఐటి ఢిల్లీ నుండి పీహెచ్డీని పొందినాడు సూపర్ కంప్యూటర్ లో భారత దేశపు జాతీయ కార్యక్రమానికి రూపశిల్పిగా బట్కర్ సుప్రసిద్ధులు ఈ కార్యక్రమంలో ఆయన పరం సూపర్ కంప్యూటర్ల అభివృద్ధికి నాయకత్వం వహించినాడు ఆయన 1991లో మొదటి భారతీయ సూపర్ కంప్యూటర్ అయినా పరం 8000 ను తర్వాత 1998లో పరం 10000 ను అభివృద్ధి చేశారు పరం శ్రేణి సూపర్ కంప్యూటర్ల ఆధారంగా ఆయన నేషనల్ పరం సూపర్ కంప్యూటర్ ఫెసిలిటీ ఎన్ పి ఎస్ ఎఫ్ నీ నిర్మించినారు ఇది ఇప్పుడు నేషనల్ నాలెడ్జ్ నెట్వర్క్ ఎన్ కే ఎన్ పై గరుడ గ్రిడ్డు ద్వారా ఒక గ్రేట్ కంప్యూటర్ రింగ్ సదుపాయంగా అందుబాటులోకి వచ్చింది ఇది దేశవ్యాప్తంగా హైపర్ మిషన్ కంప్యూటర్ ఇన్ హెచ్పిసి మౌలిక సదుపాయాలకు ప్రత్యాతతను అందిస్తుంది ప్రస్తుతం బట్కర్ ఎన్ కే ఎన్ లోని సామర్థ్యం వనరులు మరియు మౌలిక సదుపాయాల ద్వారా ఎక్సా స్కేల్ సూపర్ కంప్యూటర్ పై పని చేస్తున్నారు సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటర్ సి డి ఏ సి తిరువనంతపురంలోని ఎలక్ట్రానిక్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఈ ఆర్ అండ్ డి సి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కేరళ పూణేలోని ఈ టి హెచ్ రీసెర్చ్ లేబరేటరీ మరియు ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మహారాష్ట్ర నాలెడ్జ్ కార్పొరేషన్ ఎం కె సి ఎల్ మరియు ఇండియన్ ఇంటర్నేషనల్ మల్టీవర్సిటీ వంటి అనేక జాతీయ సంస్థలు మరియు పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేయడంలో బట్కర్ కీలక పాత్ర పోషించినాడు ఆయన భారత ప్రభుత్వ శాస్త్రీయ సలహాదా కమిటీ సి ఎస్ ఐ ఆర్ పాలకమండలి ఐటి టాస్క్ ఫోర్స్ మరియు మహారాష్ట్ర గోవా ప్రభుత్వాల ఈ గవర్నర్స్ కమిటీ చైర్మన్గా పనిచేశాడు ఆయన విజ్ఞాన భారతీయ అధ్యక్షుడిగా కూడా పనిచేస్తున్నారు 2016లో బట్కర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బాడీ ఎస్ ఈ ఆర్ బి చైర్ పర్సన్ గా నియమితులయ్యాడు జనవరి 2017లో బట్టర్ నలంద విశ్వవిద్యాలయ చాన్సిలర్ గా నియమితులయ్యారు ఆయన మల్టీవర్సిటీ వ్యవస్థాపక ఛాన్సర్ మరియు చీఫ్ మెంటల్ కూడా డాక్టర్ విజయ్ బట్కర్ ఐఐటి ఢిల్లీ బోర్డు ఆఫ్ గవర్నర్ చైర్మన్గా 2012 నుండి 2015 వరకు ఈ టి హెచ్ ఎడ్యుకేషన్ టు హోం రీసెర్చ్ ల్యాబ్ చైర్మన్గా అమరావతిలోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ బోర్డు అఫ్ మేనేజ్మెంట్ చైర్మన్గా డివై పాటిల్ విశ్వవిద్యాలయ చాన్సిలర్గా మరియు భారతదేశం అంతట 6000 మందికి పైగా శాస్త్రవేత్తలతో కూడిన ప్రజా విజ్ఞాన ఉద్యమమైన విజ్ఞాన భారతి జాతి అధ్యక్షుడిగా పని చేసినాడు బట్కర్ 12 పుస్తకాలకు పైగా మరియు 8 సాంకేతిక మరియు పరిశోధన పత్రాలను రచించినాడు మరియు సంపాదకత్వం వహించినాడు మరియు అనేక విశ్వవిద్యాలయ నాతో ఉత్సవాలు అంతర్జాతీయ మరియు జాతీయ సమావేశాలు మరియు సదస్సులు మరియు బహిరంగ సభ కార్యక్రమాల్లో ప్రసంగించినాడు గౌరవ డాక్టరేట్లు 2011లో బాటకర్ డివై పాటిల్ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పందుకున్నాడు 2014లో ఆయనకు గుజరాత్ టెక్నాలజికల్ యూనివర్సిటీ నుండి గౌరవ పీహెచ్డీ మరియు నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి డి లిట్ డిగ్రీ లభించినాయి 10 డిసెంబర్ 2024న బట్టర్ వీర్మాతో సింగ్ బండారి ఉత్తరాఖండ్ టెక్నికల్ యూనివర్సిటీ నుండి డిలీట్కున్నాడు ఈరోజు విజయ్ పాండురంగ బట్కర్ గారి జన్మదినం సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరి శుభాభివందనాలు తెలుపుతూ మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## అబ్దుల్లాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా దుర్గమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు






**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ11-10-2026** నిర్మల్ జిల్లా లిముధోల్ మండల ప్రతినిధి, కత్తి దశరథ్ - నిర్మల్ జిల్లా, ముధోల్ నియోజకవర్గం లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో కొలువైన దుర్గమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు, యువకులు, పెద్దలు, మహిళలు అందరూ ఏకమై అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయాన్ని రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో, మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారి మండపం చూడడానికి రెండు కళ్ళు చాలడం లేదు. మొదటి రోజు ప్రత్యేకత: నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు సాయంత్రం అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నీలం రంగు చీరలో, చేతిలో త్రిశూలం, ఖడ్గం ధరించి, సింహ వాహనంపై కొలువైన అమ్మవారిని చూసి భక్తులు పులకించిపోయారు. అమ్మవారి అలంకరణకు ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్ మొదటి రోజు అమ్మవారి సాయంత్రం అలంకరణ - శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి - జై మాతా ది" అంటూ గ్రామంలో ఆధ్యాత్మిక శోభను నింపింది. భజనలతో మార్మోగిన ఆలయం: ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన భజన మండలి సభ్యులు తెల్లటి పంచెలు, భుజాన కాషాయ కండువాలతో ఆలయ ప్రాంగణంలో భక్తి పాటలు, భజనలతో హోరెత్తించారు. డోలక్, హార్మోనియం, తాళాలతో అమ్మవారి కీర్తనలు ఆలపిస్తూ భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. చిన్నారులు సైతం భజనలో పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది. ఫోటోలో కనిపిస్తున్న భజన బృందం ఆలయానికి మరింత శోభను తెచ్చింది. అనంతరం అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులు పట్టి, బొట్టు పెట్టి అమ్మవారికి నివేదనలు సమర్పించారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు తెలిపారు. ప్రతి రోజు అమ్మవారు ఒక్కో అవతారంలో దర్శనమిస్తారని, భక్తులందరూ వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, విడిసి పెద్దలు, యువజన సంఘం సభ్యులు, మహిళా సంఘాలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన

- భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన గాన్నోరా గ్రామస్తులు



**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ 11-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల్ ప్రతినిధి కత్తి దశరథ్.** నిర్మల్ జిల్లా, ముధోల్ నియోజకవర్గం, ముధోల్ మండలంలోని గాన్నోరా గ్రామంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. గ్రామ అభివృద్ధి కోసం, గ్రామంలో సుఖ సంతోషాలు, పాడి పంటలు వర్ధిల్లాలని కోరుకుంటూ గ్రామస్తులందరూ ఏకమై, విడిసి పెద్దలు, గ్రామ పెద్దలు, యువకుల సహకారంతో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి ప్రతిష్ఠాపన అనంతరం గ్రామ మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులు పట్టి, భక్తి పాటలు పాడుతూ అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో విడిసి సభ్యులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## ఎస్సీ, సెల్ నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన శ్రీ కొలను హనుమంత రెడ్డి.





**మహాను న్యూస్ అక్టోబర్ 11 మేడ్చల్ విలేకరి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బులాపూర్ నియోజకవర్గంలోని బండారి లేఅవుట్ డివిజన్ ఎస్సీ సెల్ నూతన కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు వాసు గారి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యుల నియామక పత్రాలు అందుకున్నారు. అనంతరము నూతన కమిటీ సభ్యులు హనుమంత రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలం జీవన్ రెడ్డి వరగాని వాసు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి నిజాంపేట సర్కిల్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ను జనరల్ సెక్రటరీలు మహిళా నాయకు రాలులు, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కార్యదర్శులు డివిజన్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

# అభివృద్ధికి చంద్రబాబు.. అరాచకానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్లు

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**ఓడిచెరువు/అనంతపురం, అక్టోబర్ 11 జన సూర్య శ్రీ** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , అరాచకానికి బ్రాండ్ అంబాసిడర్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న సహాయ సహకారాలతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఆదివారం ఓడిచెరువు మండలంలోని 14 పంచాయతీల్లో ఎమ్మెల్యే, , మాజీ మంత్రి లు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలో రూ.52.91 కోట్ల వ్యయంతో చేపట్టిన 56 అభివృద్ధి పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. రాత్రి వేళల్లో సైతం ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వారికి ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో తెలుగు తమ్ముళ్లు, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆమడగూరులో భారీ సోలార్ ప్రాజెక్ట్.. ఓడిచెరువులో మరో ప్రాజెక్టుకు సన్నాహాలు పుట్టపర్తి నియోజకవర్గంలో పారిశ్రామిక, ఇంధన రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నాయకులు తెలిపారు. ఆమడగూరు మండలంలో సుమారు రూ.51 వేల కోట్ల పెట్టుబడితో 31 వేల ఎకరాల్లో భారీ సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. త్వరలోనే ఓడిచెరువు మండలంలో 15 వేల ఎకరాల్లో మరో సోలార్ ప్రాజెక్టును తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతం లభించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. 193 చెరువులకు నీరు.. రైతాంగానికి భరోసా పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులను నీటితో నింపే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు తెలిపారు. సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించే అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ప్రజలకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. గత ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రజలకు నీటి విషయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయారని ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అభివృద్ధి పనులకు వేగం పెంచి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో చారిత్రాత్మక అభివృద్ధి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లుగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు గతంలో ఎన్నడూ లేని విధంగా



కొనసాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం లక్ష్యంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఓడిచెరువు మండలంలోని 14 పంచాయతీల్లో పర్యటన సందర్భంగా ప్రజలు చూపిన ఆదరణ తమపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.

# ఆ చట్టాన్ని సవరించాల్సిందే

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సంస్కరణలపై రాజ్యసభ ఎంపీ ముకుల్ వాస్నిక్ నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ కీలక సిఫార్సులు చేసింది. కీలకమైన పోటీ పరీక్షలు జరిగే రోజుల్లో ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు లేదా బహిరంగ సభలకు జిల్లా యంత్రాంగాలు అనుమతులు ఇవ్వకూడదని తెలిపింది. దీనివల్ల పరీక్షలకు ముందుగానే సజావుగా ట్రాఫిక్, శాంతిభద్రతల ఏర్పాట్లు ఉండేలా చూడటంతో పాటు, బాహ్య అవాంతరాల వల్ల ఏ అభ్యర్థి కూడా ప్రభావితం కాకుండా చూసుకోవచ్చని అభిప్రాయపడింది. రాజ్యసభ ఎంపీ ముకుల్ వాస్నిక్ నేతృత్వంలోని విద్యా, మహిళా, శిశు, యువజన, క్రీడల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సంస్కరణలు, దాన్ని బలోపేతం చేయడం' అనే అంశంపై రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు నివేదికను సమర్పించింది. 'కీలకమైన పరీక్షల జరిగే రోజు బహిరంగ సభలు, ఊరేగింపులు, ర్యాలీల వంటివి అభ్యర్థులకు ఇబ్బందులు కలిగిస్తాయి. దీంతో వారు ఎగ్జామ్‌కు లేట్ అయ్యి రిపోర్టింగ్ టైమ్‌కు పరీక్ష కేంద్రానికి వెళ్లలేకపోవచ్చు. అందుకే పరీక్షల రోజున ఎలాంటి ర్యాలీ, ఊరేగింపు లేదా ఇతర బహిరంగ సమావేశాలకు జిల్లా యంత్రాంగాలు అనుమతి ఇవ్వకూడదు. ఎగ్జామ్స్ నాడు ర్యాలీలు, ఊరేగింపులను నిషేధించే అధికారాన్ని జిల్లా యంత్రాంగాలకు ఇచ్చేందుకు వీలుగా 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్- 2024'ను సవరించాలి' అని ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొంది.

**'ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం 15 నిమిషాల అదనపు సమయం'**

చిన్నపాటి ఆలస్యం వల్ల సంవత్సర కాలం పాటు కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకూడదని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అభిప్రాయపడింది. 'ఆలస్యంగా వచ్చే అభ్యర్థుల నుంచి డిక్లరేషన్ తీసుకొని



కేవలం మిగిలిన సమయానికి మాత్రమే పరీక్ష రాయనివ్వాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థికి అదనపు సమయం ఇవ్వకూడదు. పరీక్ష జరుగుతున్న సమయంలో ఇన్విజిలేటర్లు సంతకాలు తీసుకోవడం, ఇతర తనిఖీ ప్రక్రియలు చేయడం వల్ల విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతింటుంది. అందుకే అభ్యర్థులకు ఎలాంటి అంతరాయం కలగకుండా పరీక్షా సమయం మధ్యలో కాకుండా ఎగ్జామ్‌కు ముందు లేదా తర్వాత ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం ప్రత్యేకంగా 15 నిమిషాల సమయాన్ని కేటాయించాలి' అని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సులు చేసింది.

**మోదీ సర్కార్ అహంకారం వీడాలి : కాంగ్రెస్**

అయితే, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికపై కాంగ్రెస్ స్పందించింది. అహంకారం వీడి, విద్యా సంస్కరణలపై పార్లమెంట్ కమిటీ నివేదికను మోదీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని సూచించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో అవకతవకలు, నిర్మాణాత్మక లోపాలు ఉన్నాయని ఆరోపించింది. 3నెలల క్రితం ఎన్‌టీఏ అంశం ఒక యువజన నిరసన ఉద్యమానికి దారితీసిందని, అయితే ఇప్పుడు జ్ఞానేశ్ కుమార్ వివాదం దానిని కప్పివేస్తోందని విమర్శించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. 'ఇప్పుడు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వివాదం వార్తల్లో ఆధిపత్యం చెలాయిస్తోంది. కానీ మూడు నెలల క్రితం ఎన్‌టీఏ వివాదం యువజన నిరసన ఉద్యమానికి నాంది పలికింది. ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చేసిన సూచనలను మాజీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తోసిపుచ్చారు. మోదీ ప్రభుత్వం తనకు ఉన్న కొద్ది సమయంలో అహంకారాన్ని వీడి, ఈ నివేదికను సీరియస్‌గా తీసుకుంటుందని ఆశిస్తున్నాం. మాకు తెలిసినంత వరకు ఎన్‌టీఏ నిర్వహించిన పరీక్షలలో 9 పేపర్ లీక్‌లు, అవకతవకలు జరిగాయి. అసలు ఏం తప్పు జరిగిందో అంగీకరించడానికి కూడా విద్యా మంత్రిత్వ శాఖ నిరాకరిస్తున్నప్పుడు పేపర్ లీకేజీపై నిష్పక్షపాత విచారణకు లేదా జవాబుదారీతనంపై ఇంకేం ఆశ ఉంటుంది?' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు.

**ఎన్‌టీఏ వ్యాపార సంస్థగా మారిపోయింది**

ఎన్‌టీఏ 'సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్- 1860' కింద ఒక సొసైటీగా నమోదైందని జైరాం రమేశ్ చెప్పారు. ఇది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటైన చట్టబద్ధమైన సంస్థ కాదన్నారు. అందువల్ల ఎన్‌టీఏ జవాబుదారీతనం, పార్లమెంటరీ పర్యవేక్షణ పరిమితంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఎన్‌టీఏ నిర్మాణం, రూపకల్పన పారదర్శకంగా లేవని ఆరోపించారు. పైగా ఇవి పేపర్ లీక్ మాఫియాకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కేవలం ఆర్థిక లాభాలు ఆర్జించే వ్యాపార సంస్థగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. నిధులను విద్యార్థులకు సాయం చేయడానికి, పరీక్షల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడానికి వినియోగించడానికి బదులుగా రూ. 590 కోట్ల మిగులు ఆదాయాన్ని వడ్డీ కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టిందని మండిపడ్డారు.

# ప్రభుత్వం భయపడుతోంది

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న శాంతియుత నిరసనలను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఈ పోరాటాన్ని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంగా మార్చుకుందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తీవ్రంగా ఆరోపించింది. ముందస్తు అరెస్టు కింద అదుపులోకి తీసుకున్న తర్వాత విడుదలైన కొన్ని గంటలకే, సీజేపీ సహ కన్వీనర్ అశు తోష్ రంకా ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అశుతోష్ రంకా మాట్లాడుతూ, "గత 72 గంటల్లో దేశం తీవ్రమైన అరాచక పాలనను చూసింది. నిర్దేశిత ప్రాంతంలో శాంతియుతంగా నిరసన తెలియజేయాలనుకున్న వేలాది మందిని దేశవ్యాప్తంగా అదుపులోకి తీసుకున్నారు. నిన్న మమ్మల్ని విమానం నుంచి కిడ్నాప్ చేసినంత పని చేశారు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, మేము మా తల్లిదండ్రుల నుంచి విన్న 1975 ఎమర్జెన్సీ కథలను కూడా ఈ 72 గంటల పరిణామాలు మించిపోయాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. "ఒక విషయం స్పష్టమైంది. ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ పోరాటాన్ని ప్రధాని మోదీ, అమిత్ షాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా మార్చారు" అని ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం, పూర్తిగా ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాల కనుసన్నల్లోనే పనిచేస్తోందని, కేవలం బీజేపీని ఎన్నికల్లో గెలిపించడమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కుటుంబంలో జరిగిన విషాదం పట్ల ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై అశుతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అభిజీత్ నాయనమ్మ మరణవార్త తెలిసినప్పుడు కూడా ఢిల్లీ పోలీసులు అత్యంత అమానవీయంగా ప్రవర్తించారని, కెమెరాలు, మైక్రోఫోన్లతో వచ్చి ఆ విషాదాన్ని కూడా ఒక ప్రదర్శనగా మార్చడానికి ప్రయత్నించారని ఆరోపించారు. "తన తల్లిదండ్రులు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని, వారికి సులభంగా ఆందోళన కలుగుతుందని, అందుకే తన కజిన్‌తో మాట్లాడనివ్వాలని అభిజీత్ వేడుకున్నా ఢిల్లీ పోలీసులు కనికరించలేదు" అని రంకా తెలిపారు. తాను తన నాయనమ్మ అంత్యక్రియల కోసం మహారాష్ట్రలోని సొంత ఊరికి వెళుతున్నానని, అయితే సీజేపీ వెనక్కి తగ్గదని, బెదిరింపులకు భయపడదని అభిజీత్ దిప్కే స్పష్టం చేశారు. అభిజీత్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో తామంతా అతడికి అండగా నిలుస్తామని రంకా అన్నారు. ఈ పోరాటంలో తమకు మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష నేతలకు సీజేపీ కృతజ్ఞతలు తెలిపింది. "నలుగురు మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, మాణిక్ సర్కార్, పినరయి విజయన్ వీధుల్లోకి వచ్చి యువతతో కలిసి నిలబడటం ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి వారు చేస్తున్న పోరాటానికి నిదర్శనం. వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు" అని రంకా పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ వంటి వామపక్ష విద్యార్థి సంఘాల సభ్యులను కూడా పోలీసులు అత్యంత క్రూరంగా అదుపులోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. "ఈ పోరాటం ఇప్పుడే మొదలైంది. దీనిని ఒక యుద్ధంగా మార్చినందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.

**జ్ఞానేశ్ కుమార్‌కు ఏమైనా రహస్యాలు తెలుసా? అందుకే కాపాడుతున్నారా?**

ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సీజేపీ చేపట్టిన నిరసనలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తతలు దారితీశాయి. ఈ నిరసనలను అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం నక్సల్ ప్రభావిత, సరిహద్దు ప్రాంతాల నుంచి భద్రతా దళాలను ఢిల్లీకి తరలించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆదివారం ఆరోపించింది. ఢిల్లీని ఓ కంటోన్మెంట్‌గా మార్చేశారని తీవ్రంగా విమర్శించింది. నివారణ అరెస్టు తర్వాత కోర్టు నుంచి విడుదలైన సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మీడియాతో మాట్లాడారు. "ఒక్క వ్యక్తిని కాపాడేందుకు దేశంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను ఎందుకు కాపాడుతున్నారు? 2024 ఎన్నికలకు సంబంధించి లేదా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగిన తీరుపై ఆయనకు ఏమైనా రహస్యాలు తెలుసా?" అని సౌరవ్ దాస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సీఈసీ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని, ఈ నిరసనల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. "గత కొన్ని రోజులుగా ఢిల్లీ నగరాన్ని మొత్తం ఓ కంటోన్మెంట్‌గా మార్చేశారు. నిరసనలను అడ్డుకునేందుకు నక్సల్ ప్రాంతాలు, బెంగాల్, కశ్మీర్ నుంచి ప్రత్యేక దళాలను, సరిహద్దుల నుంచి బీఎస్ఎఫ్ సిబ్బందిని విమానాల్లో తరలించారు. దాదాపు 30,000 నుంచి 40,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు" అని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సౌరవ్ దాస్ అన్నారు.

## మహాను న్యూస్ పత్రికా విలేకరి కుర్ర రవీందర్ గౌడ్ అక్టోబర్ 11.






చిత్రపటంలో ఉన్న బాలికలకు, బాలికల దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి, అగ్రశ్రేణి నాయకులు, క్రియాశీల నాయకులు, అదేవిధంగా బాచుపల్లి లోని దేవీ నవరాత్రుల ఉత్సవం సందర్భంగా, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోగుల నవీన్ ఏర్పాటుచేసిన దుర్గామాతను కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో అందరూ ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చీట్ల దివాకర్, డివిజన్ అధ్యక్షులు కొలను జీవన్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి

దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో విధించిన కఠిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. శాంతిభద్రతలు లేదా ట్రాఫిక్ సమస్యలు ఉంటే తప్ప, మిగతా అన్ని చోట్లా ఏర్పాటు చేసిన బారికేడ్లను సమీక్షించి తొలగించాలని అధికారులను ఆదేశించింది. మెట్రో, రైల్వే సేవలను యథాతథంగా కొనసాగించాలని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప వాటిని నిలిపివేయరాదని నేడు జరిగిన ప్రత్యేక విచారణలో స్పష్టం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సంబంధించిన డిమాండ్లతో నిన్న ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా అధికారులు భారీ ఆంక్షలు విధించారు. పలు మెట్రో స్టేషన్లను మూసివేయడం, నిరసనకారులను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలకమైన మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. చట్టబద్ధమైన నిబంధనలకు లోబడి ప్రజలు, వాహనాల స్వేచ్ఛాయుత రాకపోకలకు అనుమతించాలని స్పష్టం చేసింది. చట్ట ప్రకారం కాకుండా ఇంటర్నెట్ సేవలకు ఎలాంటి అంతరాయం కలిగించరాదని తేల్చి చెప్పింది. నిర్దిష్ట ప్రాంతాల్లో ఆంక్షలు విధించిన చోట మినహా, శాంతియుతంగా సమావేశమయ్యే వారిని అక్రమంగా నిర్బంధించకూడదని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను ఇప్పటికే పునరుద్ధరించామని, మెట్రో కార్యకలాపాలు కూడా పూర్తిగా సాధారణ స్థితికి వచ్చాయని కోర్టుకు తెలియజేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, మెట్రో స్టేషన్ల మూసివేతపై వ్యక్తమైన ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని దీనిపై మరిన్ని వివరాలు సమర్పించాలని కోరుతూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది

**సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**

వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి, దిల్లీ పోలీసులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. 'దిల్లీలో నిలిపివేసిన ఇంటర్నెట్ సేవలను వెంటనే పునరుద్ధరించాలి. ఎలాంటి ఆంక్షలు లేకుండా మెట్రో రైలు సేవలలను యథావిధిగా నడపాలి. లాయర్ల విధులకు అడ్డంకులు సృష్టించకూడదు. ఓ ఒక్క న్యాయవాదిని వృత్తిపరమైన బాధ్యతలు నిర్వర్తించకుండా అడ్డుకోవడానికి వీలు లేదని' సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలాగే దిల్లీ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అనవసరమైన బారికేడ్లను వెంటనే తొలగించాలని స్పష్టం చేసింది. అంతేకాదు, 'అక్టోబర్? 10న ఏ ఆంక్షలు విధించారు ఎందుకు విధించారు అనే దానిపై వచ్చే వారం పూర్తి వివరాలతో వివరణాత్మక అఫిడవిట్ దాఖలు చేయాలని' కేంద్రాన్ని ఆదేశించింది.

**ఇంతకీ ఏం జరిగింది?**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎస్ఐఆర్ ప్రక్రియపై, ఫారమ్ 6పై ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆజ్ఞలతో ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డారని విపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన సీఈసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు మరికొన్ని విద్యార్థి సంఘాలు జంతర్ మంతర్? వద్ద నిరసనలకు పిలుపునిచ్చాయి. దీనితో దిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ముంబయి నుంచి దిల్లీ బయలుదేరిన అభిజీత్ దీప్కేతోపాటు, పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## నిరుద్యోగులకు శుభవార్త..

## రైల్వేలో 3,548 ఉద్యోగాలకు నోటిఫికేషన్

భారతీయ రైల్వే నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. నాన్-టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (చీూజ - గ్రాడ్యుయేట్) కింద 3,548 ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. రైల్వే కార్యకలాపాలు, పరిపాలనలోని వివిధ విభాగాల్లో పనిచేసేందుకు గ్రాడ్యుయేట్లకు ఇది ఒక గొప్ప అవకాశమని ప్రకటనలో పేర్కొంది. ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా మొత్తం నాలుగు కేటగిరీలలో పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో అత్యధికంగా 2,750 గూడ్స్ ట్రైన్ మేనేజర్ పోస్టులు ఉండగా, సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ పోస్టులు 371, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్ పోస్టులు 300, చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్ పోస్టులు 127 ఉన్నాయి. కమర్షియల్, ట్రైన్ ఆపరేషన్స్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఏడవ కేంద్ర వేతన సంఘం (7వ్ర జూజ) సిఫార్సుల ప్రకారం వేతనాలు ఉంటాయి. చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్ పోస్టుకు పే లెవల్ 6 కింద రూ.35,400 ప్రారంభ మూల వేతనం లభిస్తుంది. మిగిలిన మూడు కేటగిరీల (గూడ్స్ ట్రైన్ మేనేజర్, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్, సీనియర్ క్లర్క్) పోస్టులకు పే లెవల్ 5 కింద రూ.29,200 ప్రారంభ మూల వేతనం ఉంటుంది. వీటికి అదనంగా ఇతర అలవెన్సులు కూడా వర్తిస్తాయి. అక్టోబర్ 8న ప్రారంభమైన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ, నవంబర్ 6 రాత్రి 11:59 గంటలకు ముగుస్తుంది. పరీక్ష ఫీజు చెల్లించడానికి నవంబర్ 8 చివరి తేదీ కాగా, దరఖాస్తులో మార్పులు చేసుకునేందుకు నవంబర్ 9 నుంచి 18 వరకు అవకాశం కల్పించారు. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. 2027 జనవరి 1 నాటికి అభ్యర్థుల వయసు 18 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి. నిబంధనల ప్రకారం రిజర్వ్ కేటగిరీల అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపులు ఉంటాయి. రెండు దశల కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అయితే, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్, సీనియర్ క్లర్క్ పోస్టులకు తప్పనిసరి అయిన కంప్యూటర్ బేస్డ్ టైపింగ్ స్కిల్ టెస్ట్‌ను ఈసారి మినహాయించినట్లు రైల్వే తెలిపింది. ఉద్యోగంలో చేరిన తర్వాత వారి టైపింగ్ నైపుణ్యాన్ని పరిశీలిస్తారని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఖాళీల పూర్తి వివరాలు, అర్హతలు, రిజర్వేషన్ల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ rrb.indianrailways.gov.in ను సందర్శించాలని రైల్వే శాఖ సూచించింది.

## దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. ఓట్ల చోరీ చేసేందుకు వీలుగా ఎన్నికల సంఘం (ఈసీ) స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శించింది. మోదీ, షా కలిసి దేశంలో ప్రజాస్వామ్య నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపించింది. దేశంలో ప్రస్తుతం అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని విమర్శించింది. నిరసనకారులను అణచివేయడానికి దిల్లీలో ఏకంగా సుమారు 32,000 మంది పోలీసులను మోహరించారంటేనే, మోదీ ప్రభుత్వంలో ఎంతటి భయం దాగి ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేసింది. ఆదివారం బెంగళూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ సర్కార్?పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈసీ నిర్ణయాలు, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ఎన్నికల కమిషనర్ల వ్యక్తం చేసిన అభ్యంతరాలను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సీజేఐకు లేఖ రాసినట్లు వివరించారు. సోమవారం సాయంత్రం రాహుల్ గాంధీ సహా ఇతర కీలక నేతలతో కలిసి